జాతీయ స్థాయిలో రాణించాలి

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ సెప్టెంబర్ 3 : సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన జాతీయస్థాయిలో రాణించి మక్తల్ పేరు నిలబెట్టాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విద్యార్థులకు సూచించారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే వారిని అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగదీశ్, ఉపాధ్యాయులు మహబూబ్‌అలీ, పీఈటీ దామోదర్, నాయకులు కట్టా సురేశ్, రవికుమార్, గోవర్ధన్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్

కోస్గి డీపీఆర్‌ను పరిశీలిస్తున్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూర్ (కోస్గి) సెప్టెంబర్ 3: కోస్గి మున్సిపాలిటీని అన్నివిధాలుగా తీర్చిదిద్దేంకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం కోస్గి మున్సిపల్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు హైదరాబాద్‌కు చెందిన ఓ కన్సల్టెన్సీ నిర్వాహకులతో 2055 వరకు కోస్గి మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ.416.54 కోట్ల వ్యయంతో రూపొందించిన డీపీఆర్‌ను కాడ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి పవర్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కన్సల్టెన్సీ నిర్వాహకులు కోస్గి పట్టణ అభివృద్ధి కోసం తయారు చేసిన 9సెక్టార్లు, 21ప్రాజెక్టుల వివరాలను కలెక్టర్ వివరించారు. రూ.55.21కోట్లతో నీటి సరఫరా వ్యవస్థ, రూ.181.19 కోట్లతో అండర్ గ్రౌండ్ సేవరేజ్ సిస్టం, రూ.71.04కోట్లతో స్టామ్ వాటర్ డ్రైనేజ్ సిస్టం, రూ.53.20 కోట్లతో పార్కులు, క్రీడా ప్రాంగణం, మినీ స్టేడియం ఏర్పాటు, రూ.10.13 కోట్లతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, రూ.20 కోట్లతో నాలుగు అంతస్తులతో కోస్గి మున్సిపల్ కార్యాలయ నిర్మాణం తదితర కార్యక్రమాలకు సంబంధించిన డీపీఆర్‌ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యశాఖ ఈఈ విజయభాస్కర్, పంచాయతీరాజ్ ఈఈ హైర్యానాయక్, ఎన్‌హెచ్ (ఆర్‌ఆండ్‌బీ)ఈఈ రమేశ్, డిప్యూటీ ఈఈ నాగమణి, కోస్గి మున్సిపల్ కమిషనర్‌తోపలు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్ని ఏర్పాట్లు చేయాలి

నారాయణపేట, సెప్టెంబర్ 3 : నారాయణపేట వైద్య కళాశాలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో వైద్య కళాశాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంబీబీఎస్ అడ్మిషన్ జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్ డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, దవాఖాన సూపరింటెండెంట్ మల్లికార్జున్ ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

కృష్ణ కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న ఎంపీడీవో జానయ్య

మాగనూరు/కృష్ణ, సెప్టెంబర్ 3 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో జానయ్య పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శాలినీకి సూచించారు. మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు కృష్ణా మండలం హిందూపూర్‌లోని కేజీబీవీ బాలికల పాఠశాలను ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో కిటికీలు, తలుపులు, బాత్రూంలు, ఫ్యాన్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. పంచాయతీరాజ్ ఏఈ మారుతి ద్వారా ఎస్టిమేట్ వేయించామని, సమస్యలు పరిష్కరిస్తామన్నారు. భోజనం సరిగా వండడం లేదని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వాటర్‌ప్లాంట్ చెడిపోవడంతో తాగునీటి సమస్య ఉన్నట్లు విద్యార్థులు తెలిపారు. వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

మాజీ మంత్రుల కాన్వాయ్‌పై దాడి సరికాదు

గండీడ్, సెప్టెంబర్ 3 : ఖమ్మం వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రుల కాన్వాయ్‌పై దాడి గర్హనీయమని మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఖమ్మంలో మున్నేరు వాగు పట్టణాన్ని అతలకుతులం చేసింది. 9మంది కుటుంబీకులు మున్నేరు వాగులో కొట్టుకొని పోతుంటే ఆ జిల్లాకు చెందిన మంత్రులు కానీ, ప్రభుత్వం కానీ ఏ సాయం చేయలేదు. అక్కడ ఉన్న జేసీబీ డ్రైవర్ ప్రాణాలకు తెలగించి వారిని కాపాడారు. బీఆర్ఎస్ నాయకులు వారికి అండగా ఉండి ఆహారం నీళ్లు అందిస్తూ వాళ్లకు సహాయం చేస్తున్నా కాంగ్రెస్ నాయకులు స్పందించ లేదు. మంగళవారం మాజీ మంత్రులు బాధితులకు నిత్యావసర సరుకులు, ఆహారం అందించడానికి వెళ్తే వారి వాహనాలపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- స్ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి।। 7780483434.
NT-332573

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కొనసాగుతున్న వరద

- వర్షాలకు దెబ్బ తిన్న రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

జడ్చర్ల, సెప్టెంబర్ 3 : గత వారంరోజులుగా కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండి అలుగులు పారుతున్నాయి. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అధిక వర్షాలతో చెరువులు అలుగులు పారుతుండడంతో ఆ నీరంతా ముందుకు వెళుతూ పల్లపుప్రదేశాల వైపు పరుగెత్తడంతో చాలా చోట్ల రోడ్లపై పారుతుండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోప్లాపూర్-లింగంపేట గ్రామాల మధ్య గంజివాగు పారుతుండడంతో ఆ నీళ్లు రోడ్డుపై నుంచి ప్రమాదకరంగా పారుతున్నాయి. దాంతో మంగళవారం ఉదయం వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఆయా గ్రామాలకు వెళ్లే ఉపాధ్యాయుల కోసం కోడ్గల్ గ్రామానికి చెందిన కొందరు ట్రాక్టర్ తీసుకువచ్చి అందులో ఉపాధ్యాయులను తీసుకెళ్లారు. అదేవిధంగా తంగెళ్లపల్లి గ్రామం వద్ద కూడా రోడ్డుపై నీళ్లు పారుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ రోడ్డు కోతకుగురి కావడంతోపాటు పూర్తిగా రోడ్డుకొట్టుకు పోయింది. అదేవిధంగా జడ్చర్ల పాతబజార్ నుంచి 44వ జాతీయ రహదారిపైకి వచ్చే బూరెడ్డిపల్లి రోడ్డుకు అడుగడుగునా గుంతలు ఏర్పడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అదేవిధంగా ఈర్లపల్లి-కోడ్గల్ గ్రామాల మధ్య రోడ్డు గుంతలు ఏర్పడి బురదమయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలు పడిన రోడ్లను యుద్ధప్రాతికన బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

గోప్లాపూర్-లింగంపేట మధ్య ప్రవహిస్తున్న గంజివాగు

అలుగుపారుతున్న మహ్మదాబాద్ మల్క చెరువు

అలుగు పారుతున్న మల్క చెరువు

మహ్మదాబాద్, సెప్టెంబర్ 3 : మండలంలో అతి పెద్ద సాగునీటి చెరువు మల్క చెరువు మంగళవారం నిండి అలుగు పారింది. అతి పెద్ద ఆయకట్టు కలిగిన మల్క చెరువుకు మూడు రోజులుగా బారీగా వరద నీరు వచ్చి చేరింది. చెరువు నిండు కుండలా మారడంతో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వెళ్లి అలుగు పారుతున్న దృశ్యాలను చూసి ఆనందించారు.

అలుగు పారుతున్న ముద్దయ్య చెరువు

బాలానగర్, సెప్టెంబర్ 3 : మండలంలోని గుండేడు శివారులోగల ముద్దయ్య చెరువు అలుగు పారుతోంది. దీంతో బాలానగర్ – ఉడిత్యాల గ్రామాల మధ్య వాహనాల రాకపోకలను నిలిపివేశారు. కార్లు, ఆటోలు, జీపులు, ద్విచక్ర వాహనాలను ఎంవైకే పరిశ్రమ సమీపంలోంచి నడిపిస్తున్నారు. లారీలు, ఆర్టీసీ తదితర భారీ వాహనాలు మోతీ ఘణపూర్, సూరారం గ్రామాల మీదుగా ఉడిత్యాలకు వెళ్తున్నాయి.

అల్వాన్‌పల్లి-తంగెళ్లపల్లి మధ్య రోడ్డుపై ప్రమాదభరితంగా ప్రవహిస్తున్న నీళ్లు

లింగంపేటలో ఉపాధ్యాయులను ట్రాక్టర్‌లో గంజివాగును దాటిస్తున్న గ్రామస్తులు

భూత్పూర్ : కప్పెట వంతెనపై బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

మాజీ ఎమ్మెల్యే కృషి ఫలితమే..

భూత్పూర్,సెప్టెంబర్ 3 : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషి ఫలితమే కప్పెట గ్రామానికి జలకల వచ్చిందని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని కప్పెట గ్రామంలో కేసీఆర్ హయాంలో మాజీ ఎమ్మెల్యే రైతుల సౌకర్యార్థం వాగుపై రూ.3కోట్లతో బ్రిడ్జి కంబ చెక్‌డ్యాంను నిర్మించారు. ఈ వర్షాలకు చెక్‌డ్యాంలో నిండుగా నీళ్లు పారడంతో మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంతెన వద్ద ప్రత్యేక సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల విజ్ఞప్తి మేరకు మాజీ ఎమ్మెల్యే వంతెనను మంజూరు చేయించి, వెంటనే పనులను పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. చెక్‌డ్యాం వల్ల దాదాపు 300 ఎకరాలకు సాగునీరు, పశువులకు నీళ్లు అందుతాయని వివరించారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, సత్యనారాయణ, గోప్లాపూర్ సత్యనారాయణ, నర్సింహాగౌడ్, నరేశ్‌గౌడ్, నర్సింహ, కుర్మయ్యతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు

- తాగునీటికి రూ.110కోట్ల ప్రతిపాదనలు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 3 : పాలమూరులో గతంలో తక్కువ వర్షం కురిసినా.. ఎక్కువగా నష్టం జరిగేదని ప్రస్తుతం పాలనా యంత్రాంగం సమిష్టిగా చేపట్టిన ముందస్తు జాగ్రత్త చర్యల వల్ల ఎక్కువ వర్షం కురిసి వరద నీరు పోటెత్తినా.. తక్కువ నష్టం జరిగిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో వరదలు రాకుండా అమృత్ పథకంలో వచ్చే నిధులను పక్కా ప్రణాళికతో వినియోగించుకునేలా కార్యచరణ చేపట్టామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో తాగునీటి రంగం సరిచేసేందుకు రూ.1600కోట్లకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలో తాగునీటికి రూ.110కోట్లు ఖర్చు పెట్టనున్నట్లు తెలిపారు. త్వరలో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు చేపట్టేందుకు రెవెన్యూ యంత్రాంగం చాలా పకడ్బందీగా పనిచేయబోతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, నాయకులు వినోద్‌కుమార్, సిరాజ్‌ఖాద్రీ, సురేందర్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 3: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన గణేశ్ ఉత్సవ, శాంతి కమిటీ సమావేశంలో ఎస్పీ జానకితో కలిసి మాట్లాడారు. ఉత్సవాల నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మాత్రమే మైక్‌లను ఉపయోగించాలని డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. ఏదైనా సమాచారం అందించేందుకు డయల్ 100కు ఫోన్ చేసి తెలపాలన్నారు. అనంతరం ఉత్సవ, శాంతి కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలు, క్షేత్రస్థాయిలో సమస్యలు, పరిష్కారాలు, తదితర అంశాలపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, అదనపు ఎస్పీ రాములు, డీఆర్వో రవికుమార్, ఆర్డీవో నవీన్‌పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

నారాయణపేట, సెప్టెంబర్ 3 : రానున్న గణేశ్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రజలందరూ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ సూచించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మిలాద్ ఉన్ కమిటీ పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన వినాయక చవితి సందర్భంగా వినాయక చవితి సందర్భగంగా విగ్రహ ప్రతిష్ఠాపనతో మొదలుకుని 17వ తేదీ నిజ్జనం వరకు, అందులో 16వ తేదీ మిలాద్-ఉన్ నబీ పండుగలు ఒకరికొకరు సహకరించుకొని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు శివశంకర్, చంద్రశేఖర్, దుర్గ్రునాయక్, రాజేందర్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు నవాజ్ ముసా, తఖీ చాంద్, దస్తగిరి చాంద్, మహమ్మద్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్‌వో

నవాబ్‌పేట, సెప్టెంబర్ 3 : ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో పద్మ మండల వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం నవాబ్‌పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని ఫార్మసీ, ల్యాబ్, ప్రసూతి గదిని, ఓపీ రిజిస్టర్‌లను ఆమె పరిశీలించారు. అనంతరం దవాఖాన సిబ్బందితో మాట్లాడారు. ఈ సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది డీఎంహెచ్‌వోను సన్మానించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేశ్‌చంద్ర, వైద్య సిబ్బంది రాములు, శ్రీనివాస్, శర్వలింగం, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువుకు పడిన గండ్లను పూడ్చాలి

చెరువును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), సెప్టెంబర్ 3 : భారీవర్షాల కారణంగా గండ్లు పడిన చెరువుకు మరమ్మతులు చేపట్టి గండ్లను పూడ్చాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అదికారులకు ఆదేశించారు. మంగళవారం చిన్నచింతకుంటలోని పెద్దచెరువుకు పడిన గండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు కుంటలు చెరువులు కోతకు గురై గండ్లు పడ్డాయని, అధికారులు అందుబాటులో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తాసీల్దార్ కృష్ణయ్య, డీటీ శేఖర్, ఆర్ఐ శేషి, ఏఈ కిషన్ తదితరులు ఉన్నారు.

పంటనష్టంపై అధికారుల ఆరా

మూసాపేట, సెప్టెంబర్ 3 : గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలపై వ్యవసాయాధికారులు ఆరా తీస్తున్నారు. మంగళవారం ఏవో అనిల్‌కుమార్ వేముల గ్రామంలో పర్యటించారు. నీట మునిగిన వరి పంటలను, వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏఈవోలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 13 ఎకరాలు పత్తి, 70 ఎకరాల వరకు వరి పంట దెబ్బతిన్నట్లు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. ఇంకా ఏవరైనా రైతులు పంటనష్టం జరిగి ఉంటే సమాచారం అందిస్తే పరిశీలిస్తాని చెప్పారు.

యువతి అదృశ్యం : కేసు నమోదు

బాలానగర్, సెప్టెంబర్ 3: రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుచ్చరకల్‌కు చెందిన యువతి (19) అదృశ్యం కాగా మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు. కుచ్చరకల్ గ్రామానికి చెందిన యువతి మూడు నెలల కిందటి నుంచి కనిపించకుండా పోయిందని మంగళవారం ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుఎస్సై వెల్లడించారు.

తాసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ధన్వాడ, సెప్టెంబర్ 3 : నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు తాసీల్దార్ సింధూజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గున్ముక్ల మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాసులు వరదల వల్ల కంది, పత్తి, వరి పంటలు నీట మునిగాయని, వీటికి ఎకరానికి రూ.పదివేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. తాసీల్దార్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు రాములు, వెంకటిరెడ్డి, నర్సిములు, శివకుమార్, బీరప్ప పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలి

ధన్వాడ, సెప్టెంబర్ 3 : ధన్వాడ మండలంలోని గోటూర్ నుంచి దేవరకద్ర మండలం చిన్న రాజమూరు మధ్య ఉన్న వాగుపై వంతెన నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కోయిల్‌సాగర్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడంతో గోటూరు-చిన్నరాజమూరు మధ్య వాగు పొంగి ప్రవహిస్తున్నది. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో వివిధ పనులు నిమిత్తం ధన్వాడ, దేవరకద్రకు వెళ్లేందుకు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి వాగుపై వంతెన నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 3 : అడ్డాకుల మండలంలోని కాటవరం గ్రామానికి చెందిన బాధితులకు మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కాటవరం గ్రామానికి చెందిన శ్రీనివాసులు గౌడ్, కాటవరం తండాకు చెందిన జర్పుల హేమ్లి నాయక్‌లు గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా శ్రీనివాసులు గౌడ్‌కు రూ.15 వేలు, హేమ్లికి రూ.10 వేలు మంజూరు అయ్యాయి. ఆ చెక్కులను మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్‌మోహన్‌రెడ్డి, తోట శ్రీహరి, ఎల్లాగౌడ్, బనదీశ్వర్, జగదీశ్, ఆంజనేయులు, శ్రీనివాసులుగౌడ్, మిద్దె శ్రీను పాల్గొన్నారు.

బస్సును నడిపించాలి

ధన్వాడ, సెప్టెంబర్ 3 : నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చర్లపల్లి రోడ్డు తెగిపోవడంతో మూడు రోజులుగా బస్సు సర్వీసు నిలిచిపోయింది. ఈ బస్సు నిలిచిపోవడంతో చర్లపల్లి, మన్మన్‌పల్లి, దుడుగతండా, ఆకుమర్రితండా, తత్తోళ్లగుట్ట తండా, శీకర్ల గడ్డతండా, రాకసీగుట్టతండా,మీదికుంటతండా వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చర్యలు చేపట్టిన బస్సును ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

హన్వాడ, సెప్టెంబర్ 3 : జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మునిమోక్షంలో ముగ్గురి ఇండ్లు కూలిపోయాయి. మంగళవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో బాధితులకు గ్యాస్ పొయ్యితోపాటు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చుక్కయ్య, నాయకులు సంగమేశ్వర్, బాలయ్య, బాలరాజు, మహేందర్, లాలయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాల నుంచి ప్రజలను కాపాడాలి

జడ్చర్ల, సెప్టెంబర్ 3 : రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జడ్చర్ల తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, మండల మెడికల్ ఆఫీసర్ మనుప్రియకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగీ, మలేరియా, టైపాయిడ్ రోగాలు వస్తున్నాయని, అందుచేత గ్రామాల్లో హెల్త్‌క్యాంప్‌లు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జగన్, యాదయ్య, నర్సింలు, మల్లేశ్, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

మండపాలకు అనుమతి తప్పనిసరి

మాగనూరు(కృష్ణ), సెప్టెంబర్ 3 : మాగనూరు మండలంలో వినాయక మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్సై అశోక్‌బాబు సూచించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ.. వినాయక విగ్రహం ఏర్పాటు చేసే నిర్వాహకులు ఆన్‌లైన్‌లో వివరాలు పొందుపర్చాలని, సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో కూడా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ నమోదుకు ఎలాంటి రుసుము అవసరం లేదని, https:// policepodtal.tspolice. gov.in లో నమోదు చేసుకోవాలని సూచించారు.

కార్మిక చట్టాలు అమలు చేయాలి

జడ్చర్ల, సెప్టెంబర్ 3 : కార్మికులకు ప్రభుత్వ సంక్షేమం క్షేత్రస్థాయిలో అందాలంటే కార్మిక చట్టాలు అమలు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు సురేశ్, కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జడ్చర్ల ఏరియా దవాఖానలో పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ కార్మికులతో సంయుక్త సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, గౌరవఅధ్యక్షుడిగా కృష్ణయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగరాజు, ఉపాధ్యక్షుడిగా మణెమ్మ, శివలీల, భార్గవి, నవీన్ తదితరులను ఎనుకున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బాలానగర్, సెప్టెంబర్ 3 : రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌